ఆంధ్రజ్యోతి

మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.9 కనిష్ఠం 24.2



కామారెడ్డి
జిల్లా వార్తలు

5

బుధవారం 21 ఆగస్టు 2024

రుణమాఫీ కాని రైతుల వివరాల సేకరణ

బిచ్కుంద, ఆగస్టు 20: రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ కాని రైతుల వివరాలను వ్యవసాయఅధికారులు మంగళవారం రైతువేదికలో సేకరించారు. ఈ సందర్భంగా ఏవో రాజలింగం మాట్లాడుతూ రుణమాఫీ కాని 52మంది రైతుల వివరాలు సేకరిస్తున్నామని, రుణం మాఫీ కాని రైతులు అందరూ వ్యవసాయ అధికారులకు పట్టాపాసుబుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్‌అకౌంట్ ఏమైన పొరపాట్లు ఉంటే వివరాలతో తెలియజేయాలని అన్నారు. రైతులు ఇచ్చిన నివేదికను ప్రభుత్వానికి పంపుతున్నట్లు తెలిపారు.

కామారెడ్డి మున్సిపల్‌లో ఎల్‌ఆర్‌ఎస్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

కామారెడ్డిటౌన్, ఆగస్టు20: కామారెడ్డి మున్సిపల్‌లో ఎల్‌ఆర్‌ఎస్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ సుజాత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో 2020లో ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ షాట్‌ఫాల్స్, రిజెక్ట్ అయివారికి ప్రభుత్వం మరోఅవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఎల్‌ఆర్‌ఎస్ పరిష్కారానికి ముందడుగు!



- దరఖాస్తుల పరిశీలనకు ప్రత్యేకాధికారులు
- రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ శాఖల నుంచి నియామకం
- క్షేత్రస్థాయిలో పరిశీలించనున్న అధికారుల బృందం
- ఆన్‌లైన్‌లో డాక్యుమెంట్‌ల సబ్మిషన్‌కు అవకాశం
- రెండు నెలల్లో ప్రక్రియ పూర్తి చేయడమే సర్కారు లక్ష్యం
- జిల్లాలో 30వేలకు పైగా ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు



కామారెడ్డి, ఆగస్టు20 (ఆంధ్రజ్యోతి): ఎల్‌ఆర్‌ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియకు ముందడుగు పడింది. ఈ స్కీం కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించేందుకు ప్రత్యేక కమిటీలను నియమించాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశించడంతో జిల్లాలోని ఆయా మున్సిపల్‌ల పరిధిలో రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్‌శాఖల ద్వారా సంయుక్తంగా కమిటీలను నియమించారు. ఈ కమిటీలు క్షేత్రస్థాయిలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిశీలించనున్నాయి. అయితే మున్సిపాలిటీలో తగిన సిబ్బంది లేకపోవడంతో క్రమబద్ధీకరణకు ఆటంకం కల్గకుండా రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ శాఖల నుంచి ప్రత్యేకాధికారులను నియమించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆశీష్‌సంగ్వాన్ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు. అయితే దరఖాస్తుల సమయంలో దరఖాస్తుదారులు ప్రక్రియకు అవసరమైన పత్రాలను పూర్తిస్థాయిలో అందించనున్నట్లుగా గుర్తించారు. వాటిని అప్‌లోడ్ చేసేందుకు అవకాశం కల్పించారు.

• 30వేలకు పైగా దరఖాస్తులు

అక్రమ లే అవుట్‌లలో ఖాళీ స్థలాలకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2021లో ప్రారంభించింది. జీవో 131 జారీ చేసి జీవోకు ముందుకు రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లను క్రమబద్ధీకరించేందుకు అవకాశం కల్పించింది. జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ మున్సిపాలిటీలతో పాటు 526 గ్రామ పంచాయతీలలో ఎల్‌ఆర్‌ఎస్ కోసం దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం దరఖాస్తులు 30,363 వచ్చాయి. కామారెడ్డి మున్సిపల్ పరిధిలో 17613, బాన్సువాడ మున్సిపల్‌లో 1874, ఎల్లారెడ్డిలో 907, గ్రామ పంచాయతీల పరిధిలో 10 వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ఇందులో కామారెడ్డి మున్సిపల్ పరిధిలో 3530 దరఖాస్తులు పరిశీలించగా మిగిలినచోట్ల 1000కి పైగా పరిశీలించారు. ఎల్‌ఆర్‌ఎస్ కోసం గత బీఆర్‌ఎస్ హయాంలో దరఖాస్తులు తీసుకునేసమయంలో రూ.1000 చొప్పున వసూలు చేయడంతో ప్రభుత్వ ఖజానాకు భారీగానే ఆదాయం సమకూరింది.

• ప్రత్యేకాధికారుల నియామకం

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసింది. తాజాగా రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల స్క్రూటినీని కట్టుదిట్టంగా నిర్వహించాలని వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లాకలెక్టర్‌లకు ఆదేశించారు. 2020 ఆగస్టు 26కు ముందు రిజిస్ట్రేషన్ చేసుకుని అనుమతి లేని లేఅవుట్‌లు, ప్లాట్లకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఇప్పటికే స్వీకరించిన దరఖాస్తులను రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించింది. అయితే కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ మున్సిపల్ పరిధిలో తగిన సిబ్బంది లేకపోవడంతో రెవెన్యూశాఖలోని ఇద్దరు తహసీల్దార్‌లు, నీటిపారుదలశాఖ నుంచి ఒక ఏఈ, ఆర్‌అండ్‌బీ శాఖ నుంచి ఓ అధికారి, టౌన్ ప్లానింగ్ నుంచి ఇద్దరు అధికారులను నియమించారు. ఈ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై విచారణ చేపట్టనున్నారు. ఈ ప్రక్రియపై ఇప్పటికే కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ఇందులో ఏ విధంగా పరిశీలన చేపట్టాలనే దానిపై సూచనలు చేశారు. ఆ ప్రకారం అధికారులు ముందుకు సాగనున్నారు. ఇక దరఖాస్తుదారులు దరఖాస్తుల సమయంలో సేల్ డీడ్, ఈసీ, మార్కెట్ వాల్యూ ధ్రువపత్రం, లేఅవుట్ కాపీ వంటి డాక్యుమెంట్లను ఇవ్వని పక్షంలో వాటిని అప్‌లోడ్ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇందుకు సంబంధించి బల్దియా అధికారులకు అధికా రాలను కట్టబెట్టింది.

• రెండునెలల్లో ప్రక్రియ పూర్తిచేయడమే లక్ష్యం

రాష్ట్రప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను రెండు నెలల్లోగా ప్రక్రియ పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇది వరకే ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. వివిధ నిబంధనల ఆధారంగా కంప్యూటర్ ద్వారా స్క్రీనింగ్ చేయనున్నారు. ఆయా ఆస్తుల నిషేధిత జాబితాలో ఉంటే గుర్తించి దరఖా స్తుదారులకు సమాచారం ఇవ్వనున్నారు. దరఖాస్తుదారులు పూర్తిస్థాయి పత్రాలు ఇవ్వకుంటే దానిపైన సమాచారం పంపనుంది. సీజీజీ స్కీనింగ్ అనంతరం మిగిలిన దరఖాస్తులను రెవెన్యూ, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్, పంచాయతీ అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. నాలాలు, చెరువులు, వారసత్వ సంపద, శిఖం, దేవాదాయ, ఇనామ్‌భూములు తదితర కోణాల్లో పరిశీలించి అభ్యంతరాలు నమోదు చేస్తారు. ఆయా వివరాలను ఇప్పటికే సీజీజీ రూపొందించిన యాప్‌లో నమోదుచేశారు. రెండోదశలో మరింత అధ్యాయనం చేసి అర్హత ఉన్న స్థలాలకు నిర్ధారిత ఫీజు చెల్లించాల్సిందిగా నోటీసులు జారీ చేస్తారు. క్షేత్రస్థాయి పరిశీలనలో అర్హతవైనవా కాదా అని గుర్తించి ఆ దరఖాస్తులను తిరస్కరిస్తారు. లేఅవుట్‌ల విషయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో వివిధ విభాగాల అధికారులు పరిశీలన చేయనున్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల స్క్రూట్నీని కట్టుదిట్టంగా చేపట్టాలి

• మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



వీసీలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

కామారెడ్డిటౌన్, ఆగస్టు20: ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల స్క్రూట్నీని కట్టుదిట్టంగా చేపట్టాలని రాష్ట్రరెవెన్యూ, సమాచారశాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబంధించి దాదాపు 20లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్క్రూట్నీని త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై కలెక్టర్ ప్రత్యేకశ్రద్ధ చూపి సకాలంలో పూర్తిచేయాలని, అవసరమైతే జిల్లాలోఅదనపు సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించాలని మంత్రి సూచించారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలను సేకరించాలని, జిల్లాలోఉన్న ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటుచేసి వివరాలు సేకరించి యాప్‌లో నమోదుచేయాలని తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను సర్వేనంబర్ వారిగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీలలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జీపీఎస్ ద్వారా సదరు భూమి కోఆర్డినేట్స్ పక్కగా నమోదుచేస్తారని, అదేసమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్‌జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్, బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోనివి కావని ధ్రువీకరించాలని తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ 3నెలల్లో పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడవద్దని అధికారులకు సూచించారు. రాబోయే ఐదురోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ధరణి పోర్టల్‌లో పెండింగ్ ఉన్న దరఖాస్తుల స్క్రూట్నీని పూర్తిచేసి పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులకు సదరు కారణాలు తెలియజేయాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నూతన ఆర్‌ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు ప్రతిపాదించిందని, దీనిపై జిల్లాలలో ఆగస్టు 23, 24 తేదీల్లో వర్క్‌షాప్ నిర్వహించి, ముసాయిదా బిల్లులో చేయాల్సిన మార్పులు, మెరుగైన సూచనలు ఏవైనా ఉంటే ఫీడ్‌బ్యాక్ రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శికి అందజేయాలని మంత్రి సూచించారు. జిల్లాలోని పోచారం, నిజాంసాగర్, కౌలాస్ ప్రాజెక్టుల్లో నీటిమట్టం వివరాలను కలెక్టర్ ఆశీష్‌సంగ్వాన్ నీటి పారుదలశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు వ్యాప్తి చెందే గ్రామాలను వైద్యఆరోగ్యశాఖ అధికారులు గుర్తించి ఆరోగ్యశిబిరాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రుణమాఫీపై ఆగని ఆందోళనలు

- 2గంటల పాటు బ్యాంకు ముందు రైతుల ధర్నా
- రుణమాఫీ జాబితాలో పేరు లేదని రైతుల ఆవేదన



బ్యాంకు వద్ద ధర్నా చేస్తున్న రైతులు



బ్యాంకు ముందు పెద్దఎత్తున గూమిగూడిన రైతులు

దోమకొండ, ఆగస్టు 20: రుణమాఫీపై రోజుకోచోట ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం దోమకొండ మండలంలో అర్హులైన రైతులకు రుణం మాఫీ చేయాలని వివిధ గ్రామాలకు చెందిన రైతులు దోమకొండలోని కెనరా బ్యాంకు ముందు ధర్నా నిర్వహించారు. తాము రెన్యూవల్ చేసినప్పటికీ తమ పేర్లు మాఫీ జాబితాలో రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొందరి రైతుల పంట రుణాలు బ్యాంక్‌లో ఉన్నా వారిపేర్లు వ్యవసాయశాఖ అధికారుల వద్దలేవని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్నా బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతో తమపేర్లు రుణమాఫీ లిస్టులో రాలేదని బ్యాంకు ముందు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. రూ.2లక్షలకు పైన ఉన్న బాకీని రైతులు ముందు చెల్లిస్తే రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం అనడం సమాంజసం కాదన్నారు. ప్రభుత్వం రూ.2లక్షల వరకు మాఫీ చేస్తే మిగాతది రైతు చెల్లించుకుంటారన్నారు. ప్రస్తుతం రైతుల వద్ద డబ్బులు లేక పంట పెట్టుబడికే ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. రూ.2లక్షల వరకు మాఫీచేసి జమచేయాలని డిమాండ్‌చేశారు. బ్యాంకు మేనేజర్ రాజేష్ రైతుల వద్దకు వచ్చి సముదాయించారు. ఈ విషయాన్ని ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, ప్రభుత్వం నుంచి తమకు ఆదేశాలు రాగానే రైతుల వివరాలను ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. మరో పది రోజుల్లో తమ పేర్లు రుణమాఫీ లిస్టులో రావాలని లేనిచో బ్యాంకుషెటర్‌ను తీయమని అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, రైతులు బాపురెడ్డి, నాగరాజ్‌రెడ్డి, కాశిరెడ్డి, నారాయణ, రాంలు, రాజు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారుడిగా పోచారం



నిజామాబాద్, ఆగస్టు20(ఆంధ్రజ్యోతిప్రతినిధి): రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారుడిగా మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులను జారీచేశారు. ఆయన మంత్రి హోదాలో కొనసాగుతారని పేర్కొన్నారు. బాన్సువాడ నుంచి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన 2నెలల క్రితం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అదే సమయంలో కీలకమైన పదవిని కట్టబెడతామని సీఎం హామీఇచ్చారు. ఆ హామీలో భాగంగా ఆయనను వ్యవసాయ శాఖ సలహాదారుడిగా నియమించారు. బాన్సువాడ నుంచి పలు దఫాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. టిడిపి హయాంలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన ప్రత్యేక తెలంగాణ ఏర్పాటైన తర్వాత రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల మంత్రిగా పనిచేశారు. గత అసెంబ్లీ స్పీకర్‌గా ఐదేళ్లపాటు ఆయన పనిచేశారు. ఉమ్మడి జిల్లా పరిధిలో సీనియర్ ఎమ్మెల్యేగా పనిచేయడం రాష్ట్రస్థాయిలో మంత్రిగా సుదీర్ఘఅనుభవం ఉన్న ఆయనకు ఈ సలహాదారు పదవిని కట్టబెట్టారు. వ్యవసాయశాఖ మంత్రిగా పనిచేయడంతోపాటు స్వయంగా వ్యవసాయం చేస్తున్న ఆయనకు ఈ పదవిని ఇవ్వడం పట్ల ఆయన అనుచరులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

టెక్నాలజీ రంగాన్ని దేశానికి తెచ్చిన ఘనత రాజీవ్‌గాంధీదే..

• డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డిటౌన్, ఆగస్టు 20: దేశానికి టెక్నాలజీ రంగాన్ని తెచ్చిన ఘనత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ దేనని డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆధునిక టెక్నాలజీ రంగాన్ని తీసుకువచ్చినందునే దేశం అన్నిరంగాల్లో ముందుకు వెళ్తుందన్నారు. అలాగే గ్రామాల అభివృద్ది కోసం ఆర్థిక సంఘం నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకే వచ్చేలా రాజీవ్‌గాంధీ కృషిఫలితమేనన్నారు. రాజీవ్ గాంధీ సేవలను భారతదేశంలో ఉన్న ప్రతీ ఒక పౌరుడు మర్చిపోలేడన్నారు. రాజీవ్‌గాంధీని స్ఫూర్తిగా తీసుకొని యువత అన్నిరంగాల్లో ముందుకు పోవాలన్నారు. జవహర్‌రోజ్‌గార్ యోజన పథకాన్ని గ్రామగ్రామానికి తెచ్చిన ఘనత రాజీవ్‌గాంధీదేనన్నారు. 18ఏళ్లకే ఓటు హక్కును కల్పించి యువతకు ఆదర్శంగా నిలిచాడన్నారు. గ్రామాల అభివృద్ధికోసం నేరుగా ఢిల్లీ నుంచి గ్రామాల వరకు నిధులను తెచ్చి అభివృద్ధి పథకాల కోసం వివిధ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఐటీరంగాన్ని ప్రవేశపెట్టి ఎంతోమంది యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

పాలకవర్గం ఉన్నా..

పాలనా వ్యవహారం శూన్యం!



శిథిలావస్థకుచేరిన సొసైటీ భవనం



తప్పు పట్టిన సొసైటీ వాహనం

- ఏళ్లు గడుస్తున్నా పాలకవర్గానికే పరిమితమైన మార్కెటింగ్ సొసైటీ
- మార్కెటింగ్ సహకార సంఘం బైలా గల్లంతు
- ఏడేళ్లు గడిచినా నేటికీ ఎన్నికల్లేవ్..
- పేరుకే నిజాంసాగర్ మత్స్య పారిశ్రామిక మార్కెటింగ్ సహకార సంఘం
- ఇది నిజాంసాగర్ మత్స్య పారిశ్రామిక మార్కెటింగ్ సహకార సంఘం తీరు

నిజాంసాగర్, ఆగస్టు 20: నిజాంసాగర్ మత్స్య పారిశ్రామిక మార్కెటింగ్ సహకార సంఘం పాలకవర్గం ఉన్నా పాలనావ్యవహారం కనుమరుగైంది. కార్యాలయాలు, సిబ్బంది క్వాటర్లు, మార్కెటింగ్‌వాహనం తుప్పుపట్టిపోయాయి. సంఘ నిర్వహణ చేసే బైలా కూడా గల్లంతైంది. సంఘంలో 2వేల మంది సభ్యులున్నా సభ్యులకు మత్స్య అధికారులు లైసెన్సులు జారీ చేయడానికే పరిమితం అయ్యారు. ఈసంఘానికి ఏడేళ్ల క్రితం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా జిల్లా మత్స్యసహాయ సంచాలకులు, జనరల్ మేనేజర్‌గా స్థానిక మత్స్యఅభివృద్ధి అధికారి, ఉపాధ్యక్షులుగా సంఘ డైరెక్టర్లలోని కో-డైరెక్టర్లతోపాటు 10మంది డైరెక్టర్లు ఉన్నారు. పాలకవర్గానికి ఈ కార్యాలయం కూడా లేకపోవడం గమనార్హం. 1985లో ఈ సంఘాన్ని స్థాపించి ఈసంఘం నుంచి మత్స్య కార్మికులువేటాడిన చేపలను కొనుగోలు చేసిరాష్ట్ర రాజధానికి పంపేవారు. సంఘం ఐస్ ప్లాంట్, కోల్డ్ స్టోరేజీతోపాటు చేపల నిల్వ చేసేందుకు అన్ని వసతులు ఏర్పాటుచేశారు. నిజాంసాగర్ మార్కెటింగ్ సంఘం నుంచి తీసుకెళ్లే చేపలు రాష్ట్ర రాజధానిలోనే ప్రాముఖ్యత ఉండేది. అప్పట్లో నిజాంసాగర్ చేపలంటే రాష్ట్ర రాజధానిలో పేరుండేవి. ప్రజలు ఎంతో ఇష్టపడేవారు. కాలక్రమేణా సంఘం నిర్వహణ దాదాపు ఐదేళ్లపాటు కొనసాగింది. ఈసంఘంలో ఉన్న ఐస్‌ప్లాంట్, కోల్డ్ స్టోరేజీ పరికరాలన్నింటినీ 1990లోనే వేలంవేశారు. ఈసంఘంలో ఉన్న అకౌంటెంట్‌ను 1989లోనే తొలగించారు. ఈ సంఘ నిర్వహణ కోసం ఏ సిబ్బంది లేకపోయారు. సంఘం నిర్వహణ చేసేవారు కరువయ్యారు. మత్స్యకార్మికులకు లైసెన్సులు ఇప్పించేందుకు మత్స్యఅభివృద్ధి అధికారికి అప్పగించారు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నా నిజాంసాగర్ మత్స్య మార్కెటింగ్ సంఘంపై ఎలాంటి దృష్టి సారించకపోవడం పట్ల నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. సంఘానికి పూర్వవైభవం తెస్తామని ఎన్నికల్లో ప్రచార అస్త్రంగా వాడుతున్నారే తప్ప పట్టించుకునే వారులేరు. సంఘంలో బైలగల్లంతు అవ్వడంతో సంఘంలో ఏం జరుగుతుందోనని మత్స్య కార్మికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈసంఘాన్ని నిర్వహణచేసే జనరల్ మేనేజర్ సంఘంలో పాలనా వ్యవహారం నడువకున్నా ముడుపులకు ఆశ పడి చేపలు పట్టేందుకు లైసెన్సులు జారీచేస్తూనే ఉన్నారు. మత్స్యకార్మికులు ఇష్టారాజ్యంగా చేపలు వేటాడినా పట్టించుకునే నాథులే కరువయ్యారనే ఆరోపణలున్నాయి. సంఘ నిర్వహణ కోసం ఉన్న సౌకర్యాలు ఇప్పటికే దొంగల పాలయ్యాయి. ఇక్కడ పనిచేసే మత్స్య అభివృద్ధి అధికారి, సిబ్బంది చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం మాత్రమే నిర్వహణ చేస్తున్నారు. చేపపిల్లల ఉత్పత్తి కేంద్రంలో కూడా చేపలు ఉత్పత్తి చేయడంలో విఫలమయ్యారు. మత్స్య పారిశ్రామిక మార్కెటింగ్ కమిటీలో దాదాపు సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు చెందిన 41 గ్రామాలకు చెందిన వారు ఈ సంఘంపై ఆధారపడి ఉన్నారు. సొసైటీకి నిర్వహణ చేయలేక పోయారు. నిజాంసాగర్‌లో వేటాడిన చేపలను మత్స్య కార్మికులు మధ్య దళారులకు అమ్ముతున్నారు. నిజాంసాగర్ మత్స్య మార్కెటింగ్ సహకార సంఘంలో కొనుగోళ్లు చేయకపోవడంతో మత్స్యకార్మికులు మధ్యదళారులకు అమ్ముకుంటున్నారు.మూడు జిల్లాలకు చెం దిన మత్స్య కార్మికుల ఉద్దరణ కోసం ప్రభుత్వం నిజాంసాగర్ మత్స్య పారిశ్రామిక సంఘాన్ని పునరుద్దరించాలని మత్స్య కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



సిబ్బంది క్వార్టర్స్ ఇవే..

ఆలూర్‌లో మండలస్థాయి క్రీడల నిర్వహణపై సమావేశం

ఆర్మూర్‌రూరల్, ఆగస్టు20: ఆలూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎంఈవో రాజగంగారాం అధ్యక్షతన హెచ్ఎం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండ లస్థాయి పాఠశాల క్రీడలు ఆలూర్ మండలంలోనే నిర్వహించాలని తీర్మానిం చారు. మండల పాఠశాల స్థాయి క్రీడల నిర్వహణ తేదీలను త్వరలోనే ప్రకటి స్తామని ఎంఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్‌టీయూ అధ్యక్షుడు అశ్వక్‌ఖైమద్, రజనీ పాల్గొన్నారు.

ఇందిరా పార్క్‌లో ధర్నాను విజయవంతం చేయండి

నందిపేట, ఆగస్టు20: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజా పంథ ఆధ్వర్యంలో ఈ నెల 22న హైదరాబాద్‌లో ఇందిరా పార్క్‌లో చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా నాయకులు కె గంగాధర్ కోరారు. మంగళవారం నందిపేట మండల కేంద్రంలో ధర్నా పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగాధర్ కోరుతూ ఎన్నికలకు ముందు రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూం ఇళ్ళు, ఇంటి స్థలాలు ఇస్తామన్నా రాష్ట్ర ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందన్నారు. అంతే కాకుండా వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ.12వేలు, రూ.2లక్షల రుణమాఫీ అందరికీ చేయాలన్నారు. లేనిపక్షంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాకు రైతులు, వ్యవసాయ కూలీలు తరలిరావాలని గంగాధర్ కోరారు. ఈ కార్యక్రమంలో కె.గంగాధర్, తదితరులు ఉన్నారు.

నవీపేట: ఈ నెల 22న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజా పంథా రాష్ట్ర కమిటీ సభ్యుడు కే.నరేందర్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో చలో హైదరాబాద్‌కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలు ఇప్పటికి పూర్తి చేయకపోవడం శోచనీయమన్నారు. నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అందజేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, రవి, హన్మాండ్లు, సాయిలు, గంగాధర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన

వేల్పూర్, ఆగస్టు20: వేల్పూర్ మండలం పడిగెల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో మంగళవారం 'ఎంపవర్ నిర్మాణ్ వారోత్సవాల్లో' భాగంగా లింగ సమానత్వం, మహిళల భద్రత అంశంపై ఉపాధ్యాయుడు పెంట జలంధర్ విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి లింగ సమానత్వం, మహిళలపై చెప్పిన అంశాలను గ్రహించాలన్నారు. ప్రతీ విద్యార్థి ఏకాగ్రతతో చదువుతూ మంచి ర్యాంకులు సాధించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం కోశాధికారి నారాయణగౌడ్, సభ్యులు అంబల్ల తిరుపతి, ముచ్కూర్ వెంకట్రాం రెడ్డి, గుర్రం విజయానంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులను మోసగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

● బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల

బాన్సువాడ, ఆగస్టు 20 : రైతులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ మంగళవారం భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో రుణమాఫీ కాని రైతుల కోసం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టి న విధంగా రెండు లక్షల వరకు ఉన్న ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేయా లని, అదే విధంగా రైతు భరోసా ఎకరానికి 15 వేల చొప్పున రైతుకు, కౌలు రైతుకు ఇవ్వాలని, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు ఇవ్వాల న్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతుల రుణమాఫీ కావాలంటే సుమారు 40 వేల కోట్లు కావాలని, కానీ రాష్ట్ర ప్రభుత్వం రూ. 17 వేల కోట్లు మాత్రమే రుణ మాఫీ చేసిందన్నారు. దీని వల్ల సుమారు 60 శాతం మంది రైతులకు రుణ మాఫీ వర్తించడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రైతు ప్రతిపాదికన తీసుకుని ప్రతీ ఒక్క రైతుకు రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మక్కయ్య, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చందూరి హన్మాండ్లు, చీదురు సాయిలు, కోనాల గంగారెడ్డి, మండలాధ్యక్షులు శివ ప్రసాద్, సాయి కిరణ్,చ సాయిబాబా, శంకర్, ప్రకాష్ పటేల్, సున్నం సాయిలు, చిరంజీవి, అశ్విన్, భూమేష్, రామకృష్ణ, వెంకట్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బహిష్కరణ

మద్నూర్, ఆగస్టు 20 : కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారనే ఆరోపణపై మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్‌ను బహిష్కరించినట్టు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాయిలు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాలను రెచ్చగొడుతున్నారన్నారు. కాంగ్రెస్‌లో కులాలు అనేవి లేవన్నారు. కానీ ప్రస్తుతం యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా కొన్ని కులాల వారికి ఫోన్ ద్వారా చెబుతూ లింగాయత్ కులం వారికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని చెప్పడం వల్ల అది కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలకు తావిస్తున్నాయన్నారు. వీటన్నింటినీ గమనించి పార్టీ నుంచి సంగమేశ్వర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, మాజీ ఎంపీటీసీ రాములు, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ గంగాధర్, మాజీఎంపీపీ ప్రజ్ఞకుమార్, నాయకులు హ న్మాండ్లు, స్వామి, కుశాల్, రామ్ పటేల్, బండి గోపి, జావీద్, మండల యువజన కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి హన్మంతు యాదవ్ పాల్గొన్నారు.

బీజేపీ,బీఆర్ఎస్ నాయకుల మాటలను నమ్మొద్దు

● జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు20: రైతులు రుణమాఫీ విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలను నమ్మవద్దని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రైతుల పక్షాన ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులకు రుణమాఫీ జరుగుతుందని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీ తూతూ మంత్రంగా రైతుకు రూ.2వేలు అందిస్తుందని, అలాగే పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ పార్టీ రైతుకు రూ.లక్ష రుణమాఫీ చేయడం నానా తంటాలు పడిందని, రైతులు వారి మాటలు నమ్మవద్దన్నారు. సాంకేతిక సమస్యల వల్ల కొందరికి రుణమాఫీ జరగలేదని, ఇంకా సుమారు 14వేల కోట్ల రుణాలు మాఫీ చేయాల్సి ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో ప్రతీ రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇట్టెం జీవన్, రవీందర్‌రెడ్డి, మాజిద్, భూపేందర్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు హెల్మెట్ ధరించాలని అవగాహన

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు20: మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌చౌరస్తాలో ఎస్‌హెచ్‌వో రవికుమార్ వాహనదారులకు హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు. తమ ప్రాణాలు ఎంత ముఖ్యమో తమ కుటుంబసభ్యుల గురించి ఆలోచించడం కూడా అంతే ముఖ్యమని, ప్రతీ వాహనదారుడు హెల్మెట్‌ను తప్పని సరిగా ధరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై చిన్నయ్య, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు ఎక్కడ !? : బీఆర్ఎస్


వేల్పూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు


ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న తెలంగాణ రైతు సంఘం నాయకులు


బ్యాంకు ఎదుట పడిగాపులు కాస్తున్న రైతులు

వేల్పూర్, ఆగస్టు20: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ అమలులో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని, ఈ విషయం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ సునీల్‌రెడ్డి తెలుసుకోక పోవడం సిగ్గుచేటని మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జైడి నాగాధర్‌రెడ్డి అన్నారు. మంగళ వారం వేల్పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కల్లబొల్లి మాయమాటలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్కహామీ కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదన్నారు. ఎలాంటి ఆంక్షాలు లేకుండా ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేశామని సునీల్‌రెడ్డి చెప్పడం హస్యాస్పదంగా ఉందన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో ఏ గ్రామంలో కూడా రుణమాఫీ పూర్తి కాలేదన్నారు. గత రెండు రోజుల క్రితం వేల్పూర్‌క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించిన ధర్నా, రాస్తా రోకో కార్యక్రమానికి భారీ సంఖ్యలో రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చిన సునీల్‌రెడ్డి కనిపించలేదా అని ప్రశ్నించారు. రైతులు రుణమాఫీ రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ సర్కారుపై మండిపడుతూ ప్రభుత్వానికి వ్య తిరేకంగా నినాదాలు చేసినవి మరిచిపోయారని ప్రశ్నించారు.వేల్పూర్ మం డలంలో 11వేల216మంది రైతులు ఉంటే, 2600పై చిలుకు రైతులకు మాత్రమే రైతులకు రుణమాఫీ జరిగిందని, ఇక్కడ 8500పైగా రుణమాఫీ రాలేదన్నారు. ఇదీ మీకు కనిపించడంలేదా, వ్యవసాయ అధికారుల నుంచి లెక్కలు తీసుకోవడంలేదా అని అన్నారు. రైతులందరికి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తూ ప్రతిపక్షాలు మాట్లాడయన్నారు. రుణమాఫీ అందరికి పూర్తి స్థాయిలో అయ్యేంత వరకు ప్రతి పక్షంలో ఉన్న మాకు అడిగే హక్కు, నిలదీసే హక్కు మాట్లాడడం తమకుందని ఉంటుందని, ఎలాంటి కోతలు లేకుండా ప్రతీ రైతుకు రుణమాఫీ పూర్తి స్థాయిలో ఇచ్చేంత వరకు బీఆర్ఎస్ పార్టీ నిద్రపోదని మమ్మిల్ని నిద్రపోనివ్వామని సునీల్‌రెడ్డికి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నీరడిభాగ్య, మిట్టపల్లి మహిపాల్, డొల్ల రాజేశ్వర్, రేగుల్ల రాములు, దత్తు, తదితరులు పాల్గొన్నారు.

● నేడు కమ్మర్‌పల్లిలో ధర్నాకు బీఆర్ఎస్ పిలుపు

కమ్మర్‌పల్లి: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఇతరత్ర హమీలు అమలు చేయాలని కమ్మర్‌పల్లి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీపథకాలు అంటూ.. అధికారంలోకి వచ్చినా ఇప్పటికీ పథకాల అమలులేదని రాష్ట్ర నాయకుడు బద్దం చిన్నారెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతుసమన్వయసమితి అధ్యక్షుడు బద్దం రాజేశ్వర్ మాజీ సర్పంచ్ గడ్డం స్వామి, మాజీ ఎంపీటీసీ షైలారం సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు బద్రి, సంత రాజేశ్వర్, వేముల శ్రీనివాస్, సుభాష్‌గౌడ్, పాష, గ్రామశాఖ అధ్యక్షుడు నరేందర్ కేకే, పన్నాల గంగారెడ్డి, కొత్తపల్లి రఘు, పాల్గొన్నారు.

● రైతులతో కలిసి ధర్నా చేస్తాం

ముప్కాల్: ఆగస్టు 15వ తేదీలోగా రైతులందరికి ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో రైతులను మోసం చేశాడని, రాబోయే రోజుల్లో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ముప్కాల్, బాల్కొండ మండలా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్, బద్దం ప్రవీన్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం బాల్కొండ, ముప్కాల్ మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులను అవమాన పరుస్తూ అందరికి రుణమాఫీ చేయకపోవడం సిగ్గుచేటని, కొందరికి చేసి మరికొందరి రైతులకు రుణమాఫీ చేయకుండా రైతాంగానికి రూ.2లక్షల రుణమాఫీ అమలు చేశామని చెప్పి మోసం చేయడాన్ని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సామ వెంకట్‌రెడ్డి, జోషి ఉమాశంకర్, టి.సాయన్న, గంగాధర్, నవీన్, రాజేశ్వర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

● ఏర్గట్లలో రుణమాఫీపై కర్షకుల నిరసన

ఏర్గట్ల: మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద మంగళవారం రైతు రుణమాఫీపై రాజకీయాలకు అతీతంగా నిరసన చేపట్టారు. మండలంలో 4266 మందికి కేవలం 987 మందికి మాత్రమే రుణమాఫీ అయ్యిందని, ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలని, ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని మండల నోడల్ అధికారిణి మనీషాకు వినతి పత్రం అందజేశారు. ఇట్టి విషయమై నోడల్ అధికారిణి మనీషాను వివరణ కోరగా తప్పులు ఉన్న వారితో పాటు రేషన్ కార్డు లేని వారి 66 మందికి సంబంధించి వివరాలు సేకరించామని తెలిపారు.

● రైతులందరికీ రుణమాఫీ చేయాలి

ఆర్మూర్‌రూరల్: రైతులందరికి వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లెపు వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికి ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు వాగ్దానాలు చేసిందని, మూడు విడతలుగా రుణమాఫీ చేసినప్పటికీ సుమారు 40శాతం మంది రైతులు రుణమాఫీ కాకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భూమన్న, రవి, భాస్కర్, వినోద్, అశోక్, ఎర్రన్న, రాములు, తదితరులు పాల్గొన్నారు.

● రుణాల మాఫీ కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న రైతులు

జక్రాన్‌పల్లి: ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు విధించకుండా రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ చేయాలని అన్ని గ్రామాల రైతులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు. మంగళవారం వివిధ గ్రామాల్లో రుణమాఫీ కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు కాశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొందరికి రుణమాఫీ జరిగిందని, అర్హులైన రైతులకు రుణమాఫీ జరగలేదని, బ్యాంకుల్లో రైతుల వివరాలు తప్పులు, ఒప్పులు ఉండడం వల్ల కొందరు రైతుల రుణాలు ఆఫీ కాలేదని అన్నారు. రుణాల మాఫీ కోసం బ్యాంకుల చుట్టు తిరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.2లక్షల రుణమాఫీతో పాటు రైతు భరోసా ఇవ్వాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

● హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ఆర్మూర్‌రూరల్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటి పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి సుమారు తొమ్మిది నెలలు కావస్తున్న వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య అన్నారు. మంగళ వారం భీమ్‌గల్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతులను మోసం చేస్తూ ఆగస్టు 15వ తేదీలోగా రైతులందరికి ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి అందరికి మాఫీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో కొద్దిమంది రైతులకు రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నా రన్నారు.ఈ కార్యక్రమంలో మాజీజడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, కౌన్సిలర్‌లు లింబాద్రి, పర్స నవీన్, బోదిరె నర్సయ్య, మాజీసర్పంచ్‌లు రాములు, నర్సిం హచారి, నాయకులు కన్నె సత్యగంగయ్య, లింబాద్రిలు పాల్గొన్నారు.

● రుణమాఫీ రాలేదని ఆగ్రహించిన రైతులు

మోస్రా: మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ ఎదుట మండలంలోని ఆయా గ్రామాల రైతులు ధర్నా చేశారు. ఈ తప్పు ఎవరి నిర్లక్ష్యం వల్ల జరుగుతుంది ప్రభుత్వ పాలకులదా? ప్రభుత్వ అధికారులదా? బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యమా? బ్యాంక్ సిబ్బంది రైతులను ఇబ్బంది పెడుతున్నారు. మాఫీ రాలేదు అని అడిగితే సాంకేతిక లోపం అని, ఆధార్ కార్డ్ వెరిఫికేషన్ అంటూ మమ్ములను ఈ బ్యాంక్ చుట్టూ తిప్పుకుంటున్నారు అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్ర, ఆయా గ్రామాల రైతులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితుల దిష్టిబొమ్మ దహనం


కమ్మర్‌పల్లిలో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

కమ్మర్‌పల్లి,ఆగస్టు20:పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కత్తాలో వైద్యవిద్యార్థినిపై లైంగికదాడికి పాల్పడి హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని పీవోడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెక్క డిమాండ్ చేశారు. మంగళవారం కమ్మర్‌పల్లి మండలకేంద్రంలో పీవోడబ్ల్యూ,సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ (ప్రజాపంథ)ఆధ్వర్యంలో జాతీయరహదారిపై అత్యాచార నిందితుల దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా వైద్య విద్యార్థిపై జరిగిన దారుణ అత్యాచార ఘటనను తీవ్రంగా ఖండించారు.ట్రైనీడాక్టర్‌పై పాశవికంగా అత్యాచారానికి పాల్పడి హత్యచేయడం సిగ్గుచేటన్నారు. దోషులను గుర్తించి అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాల్సిన పశ్చిమబెంగాల్ ప్రభుత్వం ఒకరిపైఒకరు నెట్టుసుకోవడంతోనే సరిపెట్టుకుంటున్నారని విమర్శించారు.ఈసంఘటనను బీజేపీ ప్రభుత్వం రాజకీయంగా వాడులకోవాలని యోచిస్తున్నదని ఆరోపించారు. బెంగాల్ ప్రభుత్వం మొద్దు నిద్రమాని నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథ) కమ్మర్‌పల్లి మండల శాఖ అద్యక్షుడు అశోక్, ఏఐపీకేఎస్ జిల్లా అద్యక్షులు సారా సురేష్, ఏఐపీకేఎమ్ఎస్ జిల్లా కార్యదర్శి కిషన్,ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ రమేష్, జిల్లా నాయకులు రాజేశ్వర్,తెలంగాణ ప్రగతిశీల మహిళ సంఘం మండల నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో పిచ్చి కుక్క స్వైర విహారం

● 12 మందికి గాయాలు


ఆసుపత్రి ఎదుట ధర్నా చేస్తున్న కాలనీ వాసులు

బోధన్ రూరల్, ఆగస్టు 20:బోధన్ పట్టణంలోని తట్టికోట, కుమార్‌గల్లి తదితర ప్రాంతాలలో మంగళవారం పిచ్చి కుక్క స్వైర విహారం చేసి 12 మందిని గాయపరిచింది. నాలుగు సంవత్సరాల బాలుడితో పాటు రోడ్డుపై వెళుతున్న గర్భిణీ స్త్రీతోపాటు పలువురిపై దాడి చేసింది. ఈఘటనలో 12 మందికి కుక్కకాట్లు వేసింది. అనంతరం చికిత్స నిమిత్తం గాయపడిన వారితో పాటు కుటుంబ సభ్యులు పిచ్చి కుక్కల బెడదను నివారించాలని డిమాండ్ చేస్తూ బోధన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ధర్నా నిర్వహించారు.ఘటనస్థలానికి చేరుకున్న పోలీసులు వారిని సముదాయించారు.కుక్కల బెడదను మున్సిపాలిటీ, సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడదను నివారించాలరు.ఈ కార్యక్రమంలో బీజేపీ ము న్సిపల్ ఫ్లోర్‌లీడర్ వినోద్, ఆమ్‌ఆద్మీ పార్టీనాయకులు జునేద్ అహ్మద్‌లతో పాటు కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

చలో ఆర్మూర్‌ను విజయవంతం చేయండి

ఆర్మూర్‌రూరల్, ఆగస్టు20: ఏకకాలంలో రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా సాధన కోసం నిర్వహించ తలపెట్టిన చలో ఆర్మూర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈనెల 24వ తేదీన మా మిడిపల్లిలోని సాయిగార్డెన్స్‌లో ఉద యం 10గంటలకు రైతు ల సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతీ రైతు కుటుం బం నుంచి ఇద్దరు చొప్పున హాజరుకావాలని వారు కోరారు. రైతుల సమస్యల సాధ నకు ప్రతీఒక్కరు కలిసి నడవాలని ఆర్మూర్ ప్రాంత రైతులకు విజ్ఞప్తి చేశారు.

జిల్లా అంతటా ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

మాక్లూర్,ఆగస్టు20:మండల కేంద్రంలోని మా క్లూర్‌లో మంగళవారం స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరంవారు మాట్లాడుతూ రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ మూడు దఫాలుగా అంద జే శామని, రుణమాఫీ కోసం రూ.31వేల కోట్లు మంజూ రు కాగా రూ.18వేలకోట్ల వరకు మాఫీ చేశామని, మరో రూ.13వేల కోట్లు నిల్వ ఉన్నాయని అర్హులం దరికి నెలలోపు మాఫీ చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు రవి ప్రకాష్, మండల కన్వీనర్ జయసింగ్, ఉపాధ్యక్షుడు చిన్నరా జేశ్వర్, దేవనంద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

● కమ్మర్‌పల్లిలో రాజీవ్‌గాంధీ జయంతి

కమ్మర్‌పల్లి: దివంగత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి ఉత్సవాలను కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కమ్మర్‌పల్లిలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి


రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి దృశ్యం

మండలపార్టీ అధ్యక్షుడు సుంకెట రవి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ దేశప్రజలకందించిన సంక్షేమ పథకాలు సేవలను కుటుంబ ప్రాణత్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల బుచ్చిమల్లయ్య, పాలెపు నర్సయ్య, వేములు గంగారెడ్డి, సింగిరెడ్డి శేఖర్, నల్ల సాయి కుమార్, పూజారి శేఖర్, ప్రసాద్, అజ్మత్ హుసేన్, అజాహరోద్దీన్, జగదీశ్, దూలూరు కిషన్ గౌడ్, ప్రదీప్, సుంకెట శ్రీనివాస్, చంద్రకాంత్, గంగాధర్, తదితరకాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

● ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ నాయకులు బాలింతలకు, గర్భిణీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్‌మున్న, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు కోల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు అయ్యప్ప శ్రీనివాస్, మీర్‌మాజిద్, రింగుల భూషణ్, బబ్లు, తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో దూకడానికి యత్నించిన మహిళ

● కాపాడిన యువకులు ● పోలీసులకు అప్పగింత


తల్లీ, ఇద్దరు పిల్లలను బాసర పోలీసులకు అప్పగించిన యువకులు

నవీపేట,ఆగస్టు20: నిజామాబాద్ నగరానికి చెందిన స్వాతి అనే మహిళ తన ఇద్దరు పిల్లలను తీసుకుని యంచ గోదావరిలో దూకడానికి ప్రయత్నించగా స్థానిక యువకులు ఆమెను కాపాడి బాసర పోలీసులకు అప్పగించారు. కుటుంబ కలహాలతో ఆమె కుమారుడు, కుమార్తెను వెంట బెట్టుకుని గోదావరి వద్దకు రాగా అక్కడే ఉన్న యంచకు చెందిన భూంరాజ్, రాజు, ప్రశాంత్‌లు వారిని కాపాడి బాసర ఏఎస్ఐ మృదులకు అప్పగించారు. అనంతరం బాసర పోలీసులు సంబంధిత మహిళకు కౌన్సిలింగ్ ఇచ్చివారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.తల్లి,పిల్లలనుకాపాడిన యువకులను స్థానికులు అభినందించారు.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవు : ఎస్సై

సిరికొండ ఆగస్టు 20 : ప్రభుత్వ ,అటవీ భూములను ఎవరు ఆక్రమించిన కఠిన చర్యలు తప్పవని సిరికొండ ఎస్సై ఎల్.రామ్ హెచ్చరించారు. జంగిలోడి తండాలో ఆక్రమిత అటవీ భూములను స్వాధీనం చేసుకోవడానికి వెళ్లిన అటవీ, పోలీస్ సిబ్బందిపై తిరుగబడిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. ప్రస్తుతం నలుగురిని అరెస్టు చేసి మంగళవారం రిమాండ్‌కు పంపించినట్లు ఎస్సై తెలిపారు. అరెస్టు అయిన వారిలో రాములు, రంగయ్య,రమేష్, అర్జున్ ఉన్నారు. తండాకు చెందిన 23 మంది మగవారు. పదకొండు మంది మహిళలపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకోవానికి వెళ్లిన అటవీ, పోలీస్ సిబ్బంది విధులను ఆటంక పరిచినందుకు, చట్టవిరుద్ధంగా అటవీ భూములను ఆక్రమించుకున్నారని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.ఈ సందర్భంగా ఎస్సై రామ్ మాట్లాడుతూ అటవీ భూములను కాని ఇతర ప్రభుత్వ ఆస్తులను ఆక్రమిస్తే చాలా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పోలీసులు కాని, అటవీ సిబ్బంది విధులను ఆటంక పరిచిన, అడ్డుకుని ఎదురు తిరిగిన కేసులు, అరెస్టులు తప్పవన్నారు.సిరికొండ మండలంలో ఎక్కడ అటవీ భూములను ఆక్రమించుకుని సాగుచేయడానికి ప్రయత్నిస్తే జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. ఇలాగే కేసుల్లో ఇరుక్కుంటే పీడీ చట్టం కింద కూడ కేసులు పెట్టక తప్పదన్నారు. తమ హెచ్చరికనలు ఖాతరు చేయకుండా అదే పనిగా భూముల ఆక్రమనకు పాల్పడితే మాత్రం చట్టం నుంచి తప్పించుకోరని ఎస్సై హెచ్చరించారు.

గుత్పలో యువకుడి ఆత్మహత్య

మాక్లూర్, ఆగస్టు20: మాక్లూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుత్ప గ్రామానికి చెందిన నాగుర్ల శ్రీకాంత్(34) అనే వ్యక్తి గుంతలోపడి ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎఎస్సైగంగాధర్ తెలిపారు. మృతుడు శ్రీకాంత్ గత కొన్ని సంవత్సరాల క్రిం మాక్లూర్‌కు చెందిన శ్రీలతతో వివాహం జరిగింది. భార్య, భర్తల మధ్య మనస్పర్థాలు రావడంతో భార్య తన పుట్టిళ్లు అయిన మాక్లూర్‌కు వెళ్ళింది. ఆరు నెలలైన తిరిగి రాకపోవడంతో తీవ్ర మనస్థాపం చెంది శ్రీకాంత్ ఈనెల 18వ తేదీన ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని మృతుని తండ్రి భూమన్న తెలిపారు.గుత్ప గ్రామశివారులో గుంతలో మృతదేహం కనిపించగా శ్రీకాంత్‌దేనని గుర్తిం చారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఇన్‌చార్జీ ఎస్సై గంగాధర్ తెలిపారు.

నేటి భారత్ బంద్‌ను విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న మాల మహానాడు, బీఎస్పీ నాయకులు

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు20: ఇటీవల సుప్రీం కోర్టు ఎస్సీవర్గీకరణపై ఇచ్చిన తీర్పును పునసమీక్షించాలని నేటి భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని మాల మహానాడు, బీఎస్పీ నాయకులు కోరారు. మంగళవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ క్రిమిలేయర్‌ను వ్యతిరేకిస్తున్నామని, నేడు భారత్ బంద్‌కు వ్యాపార, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు బంద్ పాటించి విజయవంతం చేయాలని వారు కోరారు.

● భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

బోధన్ రూరల్: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా మాలమహానాడు ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి నీరడి ఈశ్వర్ అన్నారు. మంగళవారం బోధన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ బుధవారం బహుజన సమాజ్ పార్టీ, జాతీయ బహుజన సంఘాల పిలుపు మేరకు భారత్ బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. కావున బుధవారం మాల మహానాడు ఆధ్వర్యంలో బోధన్ బంద్ నిర్వహించడం జరుగుతుందన్నారు. బంద్‌కు దుకాణదారులు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ పాటించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్ర.దాన కార్యదర్శి నీరడి రవి, బోధన్ డివిజన్ ఉపాధ్యక్షుడు కారం స్వామి, యాదగిరి, దాసరి శ్యామ్, ఇందూరు సాయిలు, విద్యాసాగర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై సమావేశం


బాల్కొండలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న ఎంపీవో

ముప్కాల్, ఆగస్టు20:బాల్కొండ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సీజనల్ వ్యాధులపై ఎంపీవో గంగామోహన్ సమావేశం నిర్వహించారు. గ్రామాల్లోని పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, మురికి నీరు నిల్వ లేకుండా చూడాలని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. అనంతరం ఎల్ఆర్-2020పై నూతన విధానాలను కార్యదర్శులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కారోబార్‌లు, పంచాయతీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

రైతు వేదిక వద్దకు తరలిన రైతులు

సిరికొండ, ఆగస్టు 20: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేసిన పంట రుణాల మాఫీ పథకంలో రుణ మాఫీ కాని రైతులు మంగళవారం సిరికొండ రైతు వేదికను భారీగా తరలివచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే రైతులు తీసుకున్న పంట రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించి విషయం తెలిసిందే. మూడు విడతలుగా ప్రభుత్వం రుణాలు మాఫీ చేసిన తర్వాత చాలా మంది రైతులకు రుణాల మాఫీ జాబితాలో పేర్లు రాకపోవడంతో రైతుల్లో ఆందోళన ప్రారంభమైంది. కొన్ని చోట్ల రైతులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేయడంతో ప్రభుత్వం మండలానికో ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసి దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. దీంతో మంగళవారం సిరికొండ రైతు వేదికకు రైతులు చేరుకుని దరఖాస్తులు చేసుకున్నారు. ఒక్కరోజే సుమారు 197 మంది రైతులు రుణాలు మాఫీకాలేదని దరఖాస్తులు చేసుకున్నట్లు ప్రత్యేక అధికారి కృష్ణారెడ్డి వెల్లడించారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి రుణమాఫీ చేయాలి

● బోధన్ జేఏసీ చైర్మన్ గోపాల్‌రెడ్డి

బోధన్ రూరల్, ఆగస్టు 20: ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతీ ఒక్కరికి రుణమాఫీ చేయాలని బోధన్ జేఏసీ చైర్మన్ గోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం రైస్‌మిల్ అసోసియేషన్ భవ నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు తదితర ఎటువంటి ఆంక్షలు లేకుండా ప్రభుత్వం రుణమాఫీ చేయాలన్నారు. ప్రభుత్వం అర్హులైన వారందరికీ మాట ఇచ్చిన ప్రకారం రుణమాఫీ చేస్తే ప్రభుత్వాన్ని ప్రజలు పువ్వుల్లో పెట్టుకుని చూస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శివరాజ్, కల్దుర్కి నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

బోధన్‌లో ప్రొఫెసర్ ముత్యంకు ఘన నివాళి

బోధన్ రూరల్,ఆగస్టు 20:ప్రజారచయిత, సాహితీ పరిశోధకుడు ప్రొఫెసర్ కె. ముత్యంకు మంగళవారం బోధన్ పీఆర్‌టీయూ భవన్‌లో సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి నివాళులర్పించారు.ఈసందర్భంగా న్యూడెమోక్రసీ నాయకులు నడిపి భూమయ్య మాట్లాడుతూ.. ప్రొఫెసర్ డాక్టర్ ముత్యం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు గౌతమ్‌కుమార్, నాయకులు చిన్న పర్వయ్య, పోశెట్టి, సుధాకర్, పీడీఎస్‌యూ నాయకులు సాయినాథ్, రాఘవేంద్ర, ప్రకాష్, జమున, స్వాతి, అర్చన తదితరులు పాల్గొన్నారు.

● నందిపేటలో ప్రొఫెసర్ డాక్టర్ ముత్యం సంతాప సభ

నంది పేట: మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పీడీఎస్‌యూ నాయకులు ప్రొఫెసర్ డాక్టర్ ముత్యం సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జిల్లాకు చెందిన కామ్రేడ్ ముత్యం ఎన్నో పుస్తకాలను రచించారని, సాహిత్యాలను, కవితను రచించారని పేర్కొన్నారు. అంతే కాకుండా సిందుల ఎల్లమ్మ జీవిత చరిత్రను రచించి అర్సపల్లిలో సంతాప సభ నిర్వహించిన మహా వ్యక్తి ముత్యమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె గంగాధర్, దేవన్న, ఎస్వి సతీష్, విశ్వనాథ్, రాజేశ్వర్, మహిమూద్, రాకేష్, దిగంబర్ తదితరులు ఉన్నారు.

ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవీపేట,ఆగస్టు20: 18సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ నారాయణ కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన బీఎల్‌వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితలో చనిపోయిన వారి పేర్లను తొలగించాని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రామకృష్ణ, ఆర్ఐ నరేష్, డివిజన్ శిక్షకులు నరేందర్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

మద్యం మత్తులో గొడవ.. ఒకరికి గాయాలు

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు20: మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌చౌరస్తా వద్ద మద్యం మత్తులో ఇద్దరు గొడవ పడగా ఒకరికి గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెర్కిట్‌కు చెందిన హమాలీలు బండి మహేష్, ఆకుల ప్రశాంత్‌లు కూలీ పని ముగించుకొని ఇద్దరు మద్యం సేవించి గొడవ పడ్డారు. మద్యం మత్తులో ఆకుల ప్రశాంత్ బండి మహేష్‌పై పదునైనా ఆయుధంతో దాడి చేయగా చాతిపై గాయాలయ్యాయి. మహేష్ సోదరి అపే ప్రయత్నంలో ఆమె చేతికి గాయామైంది. దీంతో ప్రశాంత్ అక్కడి నుంచి పరారయ్యాడు. మహేష్‌ను 108అంబులెన్స్‌లో ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్‌హెచ్‌వో రవికుమార్ సంఘటన పరిశీలించారు. మహేష్ సోదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ


చిందర వందరగా ఉన్న దృశ్యం

నవీపేట,ఆగస్టు20: మండల కేంద్రంలోని నందిపేట రోడ్డు పక్కన ఉన్న బాలకోటిరెడ్డికి చెందిన తాళం వేసిన ఇంట్లో దొంగతనం జరిగింది. బాధితుడు తెలిపిన ప్రకారం ఈ నెల 17న ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా చీమకుర్తిలో జరిగిన శుభకార్యానికి కుటుంబ సభ్యులంతా కలిసి ఇంటికి తాళం వేసి వెళ్లారు. మంగళవారం ఇంటికి వచ్చి చూడగా గుర్తు తెలియని దొంగలు ఇంటి ప్రధాన తలుపునకు తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. లోపల ఉన్న బీరువాను ధ్వంసం చేసి వస్తువులను చిందర వందర చేశారు. బీరువాలో ఉన్న 40వేల రూపాయల నగదు, తులం బంగారం, 25తులాల వెండి వస్తువతులను దొంగలు ఎత్తుకెళ్లారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని వివరాలు సేకరించారు. దొంగతనం విషయమై నవీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నామని బాలకోటిరెడ్డి తెలిపారు.

గోడ కూలి వృద్ధురాలి మృతి

కోటగిరి,ఆగస్టు20: కోటగిరి మండల కేంద్రంలోని వినాయక్ నగర్ కాలనీలో మంగళవారం బోర్లం సాయవ్వ(82)అనే వృద్ధురాలిలపై గోడ కూలి మృతి చెందినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు పాత మట్టిగోడ తడిసిపోయి ఆమెపై పడింది. కోన ఊపిరితో ఉన్న సాయవ్వను చికిత్స నిమిత్తం 108లో బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. గైని ఆనంద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎస్సీ బాలికల వసతి గృహం తనిఖీ

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు20: పట్టణంలోని శాస్త్రీనగర్‌లోని ఎస్సీ బాలికల వసతిగృహాన్ని మంగళవారం అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజగంగారాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని రిజిష్టర్‌లను పరిశీలించి, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని, విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన భోజనం అందించాలని హాస్టల్ వార్డెన్ సుమలతకు సూచించారు.



ఆర్డీఓ కార్యాలయంలోని సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రశాంతంగా కామారెడ్డి పట్టణ బంద్

కామారెడ్డిటౌన్, ఆగస్టు 20: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో చేపట్టిన కామారెడ్డి పట్టణ బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచే వర్తక, వ్యాపార, వాణిజ్యసంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నాయి. అనంతరం బంగ్లాదేశ్‌లో హిందూకుటుంబాలకు రక్షణ కల్పించాలని చాంబర్ ఆఫ్‌కామర్స్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో చాంబర్ కామర్స్ ప్రతినిధులు, హిందూసంఘాల ప్రతినిధులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

.. రాజంపేట బంద్

రాజంపేట: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు నిరసిస్తు మంగళవారం హిందూసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రాజంపేట మండల బంద్ ప్రశాంతంగా ముగిసింది. అన్నివర్గాల నుంచి సంపూర్ణ మద్దతు రావడంతో శాంతియుతంగా బంద్ కొనసాగించారు. పోలీసులు ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు చేపట్టారు.

అడవులను రక్షించాలి

గాంధారి, ఆగస్టు20: మండలంలోని అటవీని రక్షించాలని గ్రామస్థులు డిమాండ్‌చేశారు. మంగళవారం మండలంలోని గౌరారం, సర్వాపూర్ శివారులోని అటవీ భూములను సందర్శించి అక్రమంగా చెట్లను నరికి పంటను సాగుచేస్తున్న వారిని అడ్డుకోవాలని గ్రామస్తులంతా కలిసి కట్టుగా అటవీలోకి వెళ్లి అక్కడ అక్రమంగా వేసుకున్న తాత్కాలిక గుడిసెలను తీయించారు. అనంతరం ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి అటవీ భూములను రక్షించాలని అటవీ అధికారులను కోరారు. ఈ సందర్భంగా మాజీ రైతుసమన్వయసమితి మండల అధ్యక్షుడు మనోహర్‌రావు ఆధ్వర్యంలోని ప్రజలు అడవులను రక్షించాలని కలిసి కట్టుగా తరలివెళ్లారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

రాజంపేట, ఆగస్టు20: రాజంపేట మండలంలోని గుడితండా గ్రామానికి చెందిన లకావత్ మల్లేష్ (27) సోమవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. కుటుంబ సమస్యలతో గొడవపడడంతో ఈ విషయంపై మనస్థాపానికి చెందిన మల్లేష్ పురుగుల మందు తాగడంతో వెంటనే కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో తరలించి చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మరణించినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.



ఆసుపత్రిలోని చిందరవందరగా ఉన్న వస్తువులు

సీహెచ్‌సీలో చోరీ

గాంధారి, ఆగస్టు20: మండల కేంద్రంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్‌లో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు ఎస్సై అంజనేయులు తెలిపారు. సీహెచ్‌సీలోని కంప్యూటర్, రెండు యూపీఎస్‌లు, పార్కింగ్‌లో ఉన్న ద్విచక్రవాహనాన్ని దొంగిలించుకొని పోయినట్లు ఆసుపత్రి వైద్యుడు ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



సంగమేశ్వర్‌లో రికార్డును పరిశీలిస్తున్న ఎంపీడీవో ప్రవీణ్

దోమకొండ, ఆగస్టు20: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని సంగమేశ్వర్ గ్రామంలో నర్సరీ, కంపోస్ట్ షేడ్, సేంద్రీయ ఎరువుల తయారీ, హోమ్‌సీడ్ ప్లాంటేషన్ స్టాక్ పోసిషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ ఆలయం కార్మికులు చేపట్టిన పారిశుధ్య పనులను పరిశీలించి, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీచేసి పలు సూచనలుచేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వసంత, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యం, కారోబార్ శ్యాం పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

దోమకొండ, ఆగస్టు 20:మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పలుగడ్డ 1995-96 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం మంగళవారం నిర్వహిచారు. గురువులను ఆహ్వానించి ఆశీర్వాదం పొందారు. చిన్ననాటి జ్ఞాపకాలను నేమరు వేసుకుని ఉదయం నుంచి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండపల్లి చిలుకయ్య, సుదర్శనపు రాజయ్య, సుంచు గోవర్ధన్, షర్పని రాజేశం, పూర్వ విద్యార్థులు లోలపు సిద్ధరాములు, అబ్రబోయిన సిద్దరాములు, సహదేవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న 1995-96 బ్యాచ్ విద్యార్థులు

రుణమాఫీ చేయాలని రైతుల రాస్తారోకో



బ్యాంకు ముందు నిరసన తెలుపుతున్న రైతులు

బ్యాంకు ముందు నిరసన తెలుపుతున్న రైతులు

రైతులను సముదాయిస్తున్న పోలీసులు

రాజంపేట, ఆగస్టు20: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని తాడ్వాయి మండల కేంద్రంలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల మూడువిడుతల్లో రుణమాఫీ చేపట్టగా అందులో అర్హులైన చాలామంది రైతులకు రుణం మాఫీ కాలేదని అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వం 2నెలల నుంచి కొర్రీలు పెడుతోందని మండిపడ్డారు. రైతుల రాస్తారోకోతో రోడ్డులో భారీఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు అక్కడికి చేరుకుని వారిని సముదాయించడంతో ధర్నాను విరమించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు.

సదాశివనగర్: రుణమాఫీ చేయాలని అడ్లూర్ ఎల్లారెడ్డి రైతులు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముందు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని మాయమాటలుచెప్పి మోసం చేస్తోందని అన్నారు. భార్యభర్తలకు రెండులక్షలపైన రుణం ఉండే మిగితా డబ్బులు బ్యాంకుకు చెల్లించాలని చెప్పడం ప్రభుత్వం బ్యాంకులకు కొమ్ముకాయడమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులకు రుణం మాఫీ చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, నాయకులు జనార్ధన్, సాయాగౌడ్, సంకరి, విఠల్, ఉమాకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఎదుట రైతుల రాస్తారోకో

నసురుల్లాబాద్: మూడో విడతలోనూ తమ రుణంమాఫీ కాలేదంటూ నసురులాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ఎదుట రైతులు ఆందోళనకు దిగి రాస్తారోకో చేపట్టారు. రైతు రుణమాఫీకి అర్హత ఉన్నా రుణమాఫీ కాకపోవడంతో వ్యవసాయ శాఖ, బ్యాంకు కార్యాలయాల చుట్టూతిరిగిన ఉపయోగం లేకుండా పోయిందని రైతులు వాపోయారు. స్పష్టమైన విధి విధానాలు రూపొందించకుండా రుణమాఫీ చేపట్టడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన రైతులను గుర్తించి వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్‌చేశారు. అనంతరం పోలీసులు బ్యాంకు అధికారులు వచ్చి రైతులకు సముదాయించడంతో రాస్తారోకోను విరమించారు. కార్యక్రమంలో మండల రైతులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి'

కామారెడ్డిటౌన్,ఆగస్టు20: ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నింటిని వెంటనే అమలుచేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. జిల్లాకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని, ప్రజలను నిర్లక్ష్యం చేశారని, ప్రజాసమస్యలను పరిష్కరించకుండా దాటవేశారని, మేము అధికారంలోకి వస్తే ప్రజాసమస్యలన్ని పరిష్కారిస్తామని అనేక రకాల హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 9నెలలు పూరైన నామ్‌కే వాస్తే ఒకటిరెండు పథకాలను అమలుచేసి మిగితా సమస్యలను గాలికి వదిలేశారని అన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా ఈనెల 22 న చలోహైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రకాష్,సురేష్, కిషోర్,నారాయణ, రమేష్, అనిత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రామకృష్ణ

మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు షెటర్ల పరిశీలన



షెటార్లను పరిశీలిస్తున్న పీడీ సురేందర్

సదాశివనగర్, ఆగస్టు 20: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి క్యాంటిన్ల ఏర్పాటుకు షెట్టర్లను పరిశీలించామని, మండలకేంద్రంలోని ఎస్‌సీ కార్పొరేషన్ షెటర్లు అనుకూలంగా ఉన్నాయని పీడీ సురేందర్ అన్నారు. మంగళవారం సదాశివనగర్ మండల కేంద్రంలోని షెటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5షెటర్స్ ఖాళీగా ఉన్నందున టిఫిన్ సెంటర్స్ ఏర్పాటుచేసుకుని మహిళలు లాభాలు గడించాలని తెలిపారు. మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు శోభమ్మ కు తాళాలు అప్పగించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్‌కుమార్, ఎంపీఓ సురేందర్, డీపీఎం రమేష్‌బాబు, ఏపీఎం రాజారెడ్డి, సీసీలు, సీఏలు, అకౌంటెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీఒక్కరు శుభ్రతను పాటించాలి

రామారెడ్డి, ఆగస్టు 20: మండలకేంద్రంలో మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కేజీబీవీ పాఠశాల, ఇసన్నపల్లి పల్లె ప్రకృతివనం, ఉప్పల్‌వాయి ఎస్‌సీ హస్టల్‌ను డీఆర్‌డీఏ పీడీ సురేందర్ ఆకస్మీకంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. విద్యార్థుల హాజరుపట్టికను, విద్యాబోధన, భోజనాలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వర్, ఏపీడీ వామన్‌రావు, ఇంచార్జ్ ఎంపీడీఓ తిరుపతిరెడ్డి, ఈజీఎస్ ఏపీఓ ధర్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు క్రాంతి, స్వర్ణలత, సత్యవతి, ఈజీఎస్ అధికారి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



దోమకొండ ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

బాన్సువాడ, ఆగస్టు20: బాన్సువాడలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాల్‌రాజ్‌లు, బాన్సువాడ పట్టణంలోని రాజీవ్‌గాంధీ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాజీవ్‌గాంధీ దేశానికి ఎంతో సేవచేశారని, పేదప్రజల కోసం ఎన్నోపథకాలు తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ: రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను దోమకొండ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు తీగల తిర్మల్‌గౌడ్, అనంత్‌రెడ్డి, సీతారాం మధు, ఆశబోయిన శ్రీనివాస్, అబ్రబోయిన స్వామి, తాటిపల్లి శ్రీకాంత్, ఐరేని నర్సయ్య, రామస్వామిగౌడ్, నల్లపు శ్రీనివాస్, నర్సారెడ్డి, కదిరే గోపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సిద్దారెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్: భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మద్నూర్ మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఫొటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాయిలు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ సేవలని కొనియాడాదారు.

పిట్లం: మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జంబిగె హన్మండ్లు కాంగ్రెస్‌పార్టీ నాయకులు మొహన్‌రెడ్డి, బోడ్లరాజు, శివ, షకీల్, జౌలక్, అఫ్‌రోజ్, పాల్గొన్నారు.

మాచారెడ్డి: రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు మాలోత్ నౌసిలాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ తన ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం అవిశ్రాంతిగా శ్రమించిన ధీరుడని నిరుపేదలకు అండగా నిలిచిన అపద్బాందవుడని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గణేష్‌నాయక్, బన్సినాయక్, అస్లం భాయ్, శ్రీనివాస్, రవినాయక్, బన్సీలాల్‌నాయక్, సతీష్, మహేష్, నర్సింలు, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మద్నూర్‌లో రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



వరి పంటకు ట్యాంకర్ ద్వారా నీరు పెడుతున్న రైతు

వరికి ట్యాంకర్‌తో తడి

- ముఖం చాటేసిన వరుణుడు.. నీరు పోయని బోరు
- ట్యాంకరుతో పంటలను కాపాడుకుంటున్న రైతు

పిట్లం, ఆగస్టు20: జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షాల్లేక పంటలు బీటలు వారుతున్నాయి. భూగర్భజలాలు ఇంకిపోవడంతో బోరు నీరు పంటలకు సరిపోడదంలేదు. మండలంలోని తిమ్మానగర్ గ్రామశివారులో కుమ్మరి చంద్రశేఖర్ రైతు తన పొలంలోని వరి ఎండిపోయి బీటలు వారడంతో ట్యాంకరుతో నీరు అందించడం ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతోంది. కుమ్మరి చంద్రశేఖర్ తన మూడు ఎకరాల్లో వరివేసేందుకు రూ.30వేలు ఖర్చు చేశాడు. బోరునీరు సరిపడా రాకపోవడంతో పంటలు బీటలువారాయి. దీంతో ఆందోళనకు గురైన రైతు పంటలను అలాగే వదిలేయలేక ట్యాంకర్ ద్వారా నీరు పారిస్తున్నానని, ట్రిప్పుకు రూ.350 ఖర్చు అవుతోందని చెప్తున్నాడు. ఈ సంవత్సరం వర్షాలు కురవకపోవడంతో చెరువులు, వాగులు, నీరు లేక వెలవెల బోతున్నాయి. వర్షాలు కురిస్తేనే పంటలు పండుతాయని, లేదంటే ఎకరానికి రూ.30వేల నష్టం పోతాయనని రైతు చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశాడు.

డెంగ్యూతో బీటెక్ విద్యార్థి మృతి



చౌహాన్ పీరేందర్ (ఫైల్)

లింగంపేట, ఆగస్టు20: మండలంలోని బాయంపల్లి తండాకు చెందిన బీటెక్ విద్యార్థి చౌహాన్ పీరేందర్ (21) మంగళవారం డెంగ్యూ బారిన మృతిచెందాడు. పీరేందర్ ఖమ్మంలో బీటెక్ చదువుతున్నాడు. కళాశాల ఫీజుతో పాటు అవసరమైన సర్టిఫికెట్లను తీసుకెళ్లేందుకు గత శుక్రవారం తండాకు వచ్చాడు. ఆదివారం జ్వరం రావడంతో లింగంపేటలోని ఆర్ఎంపీ వద్ద వైద్యం చేయిం చుకున్నాడు. రాత్రి జ్వరం తీవ్రం కావడంతో.. కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించగా, డెంగ్యూగా నిర్ధారించారు. మెరుగైన చికిత్స నిమిత్తం మంగళవారం హైదరాబాద్‌లోని ప్రయివేటు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. చౌహాన్ పీరేందర్ మృతి చెందడంతో.. బాయంపల్లితండాలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

రుణమాఫీపై రైతులకు అవగాహన

మద్నూర్, ఆగస్టు20: మద్నూర్ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి మద్నూర్ మండల రైతులకు మండల వ్యవసాయ అధికారి రాజు రుణమాఫీపై అవగాహన కల్పించారు. రుణమాఫీ కాని రైతుల నుంచి దరఖాస్తు తీసుకుంటామని, రేషన్‌కార్డు లేని రైతులు, ఆధార్‌కార్డులో పేరు రుణఖాతాలో పేరు వేరుగా ఉంటే తదితర కారణాలతో రుణమాఫీ కాని రైతులు సంబంధిత వ్యవసాయ ఏఈవో వద్ద స్టేటస్ చెక్ చేసుకుని దరఖాస్తూ చేసుకోవాలని సూచించారు. అలాగే 2లక్షల కంటే పైన ఉన్న రైతులకు కూడా త్వరలో రుణమాఫీ అవుతుందని అన్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని అర్హులైన రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఏఈవోలు, సౌమ్య, అనిల్, విశాల్, సంపత్, భాజన్నా, గజానన్, సమ్రిన్, మండల రైతులు పాల్గొన్నారు.

కొచ్చేరి మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

నసురుల్లాబాద్, ఆగస్టు20: నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామశివారులో గల కొచ్చేరి మైసమ్మ ఆలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి



సీతారాంపల్లి కేజీబీవీలో వంట గదిని పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్

దోమకొండ, ఆగస్టు20: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె మండలంలోని సీతారాంపల్లి కస్తూర్భగాంధీ పాఠశాల, మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హస్టల్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలో వంట గది పరిశీలించారు. విద్యార్థులకు మేను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. వసతి గృహల ఆవరణలో పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ మమత, ఎస్సీ హస్టల్ వార్డెన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

రాజంపేట, ఆగస్టు20: 18ఏళ్లు నిండిన ప్రతీఒక్కరు ఓటరుగా నమోదుచేయాలని బూత్‌స్థాయి అధికారులకు తహసీల్దార్ అనిల్ మంగళవారం తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 20, 2024 నుంచి అక్టోబర్ 28, 2024 వరకు ప్రతి గ్రామంలో ఇంటింటికి సర్వేచేసి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదుచేసేలా, చనిపోయినవారికి,పలుమార్లు నమోదు అయిన వారిని ఓటర్‌లీస్టులోంచి తొలగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీటీ సంతోషి, గిర్ధావర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతీఒక్కరు ఇంటికో మొక్కను నాటాలి

కామారెడ్డిటౌన్, ఆగస్టు 20: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం 47 వవార్డులో మొక్కలను పంపిణీ చేసినట్లు కౌన్సిలర్ గెరిగంటిస్వప్న లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రతి ఒక్కరు కనీసం 2 మొక్కలైన నాటి పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషిచేయాలని అన్నారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.



మొక్కలను అందిస్తున్న కౌన్సిలర్

రుణమాఫీని రైతుల ఖాతాలో జమచేయాలి: బీజేపీ

గాంధారి, ఆగస్టు20: ప్రభుత్వం ఎలాంటి షరతులూ లేకుండా రుణమాఫీ రైతులఖాతాలో జమ చేయాలని బీజేపీ మండల నాయకులు డిమాండ్‌చేశారు. మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాంకేతిక కారణాలు చూపుతూ కాలం వెల్లదీస్తోందని అన్నారు. నిబంధనలు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించి రైతుఖాతాలో రుణమాఫీని జమచేయాలని వారు డిమాండ్‌చేశారు. ఇప్పటివరకు 30శాతం వరకే రైతుఖాతాలో జమ అయ్యాయని, మిగితా ఇంకా ఎప్పుడు అవుతాయని ప్రశ్నించారు. వెంటనే రైతుఖాతాల్లో రుణమాఫీని జమచేయాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మదుసూదన్‌రావు, జిల్లా నాయకులు సాయిబాబా, సింగిల్‌విండో డైరెక్టర్ రాథోడ్ నెహ్రూ, కటికె హుస్సెన్, గంగిరమేష్, బాలర్జున్‌గౌడ్, సాయాగౌడ్, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన నాయకులు

బాన్సువాడటౌన్, ఆగస్టు 20: ఎమ్మెల్సీగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాంను బాన్సువాడ మలిదశ ఉద్యమకారులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గంగాధర్ దేశాయి, ఉడుత గంగాధర్, చందు, విజయ్, భీయ్యానాయక్, భాస్కర్, సాయిలు, గంగారాం, శ్రీనివాస్ ఉన్నారు.

నేడు బీబీపేట బంద్

దోమకొండ, ఆగస్టు 20: బంగ్లాదేశ్‌లో హిందూవులపై జరుగుతున్న దాడులకు నిరసనగా బుధవారం బీబీపేట బంద్‌కు హిందూ ఐక్య వేదిక మంగళవారం పిలుపునిచ్చింది.మండలంలోని అన్ని వ్యాపార సముదాయాలు, పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్ చేయాలని కోరారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

థియేటర్		సినిమా
శాంతి	-	డబుల్ ఇస్మార్ట్
దర్శన్	-	మిస్టర్ బచ్చన్
ప్రియా 70	-	తంగలన్
ప్రియా 35	-	సరకాతి కా అటాంక్

బాన్సువాడ

థియేటర్		సినిమా
మహేశ్వరి	-	మిస్టర్ బచ్చన్
వెంకటేశ్వర	-	డబుల్ ఇస్మార్ట్

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	150	180
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

